# నేడు యధావిధిగాకలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ : కలెక్టర్ పి ప్రశాంతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,మార్చి 16 ( ప్రభాతవార్త )**

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యలు పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమం మార్చి 17 వ తేదీ సోమ వారం యధావిధిగా కలక్టరేట్ , డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ ,మండల కేంద్రంలో ఉదయం గం 10.00ల నుంచి మ.గం 1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హజరు కావాలని స్పష్టం చేశారు.

**కాకినాడ జిల్లాలో:**

కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలో నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ సగిలి సన్మోహన్ ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. డివిజన్, మండల,మున్సిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘపరిధిలో పిజిఆర్ఎస్ జరుగుతుందన్నారు. కేంద్రాల్లో అధికారులు హాజరుకావా లన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నేడు యధావిధిగా పిజిఆర్ఎస్ నిర్వహింపబడుతుందని కలెక్టర్ మహేష్ కుమార్ ప్రకటనలోతెలిపారు. అధికారులందరూ హాజరు కావాలని స్పష్టం చేశారు.

**పిఠాపురం పాడా కార్యాలయంలో :**

పిఠాపురం పాత బస్టాండ్ వద్ద గల పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్ నిర్వహింపబడుతుందని పాడా పీడి చైత్ర వర్షిణి ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు హాజరు కావాలన్నారు.ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పాడాపరధిలోని ప్రజలను కోరారు.

# ఘనంగా దుర్గ మీనాక్షి ఆలయ వార్షికోత్సవం



**శంఖవరం , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయ 44వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీతయ్యమ్మ పేట గ్రామంలో వేంచేసి యున్న శ్రీ దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో ఆలయ పురోహితులు సతీష్ కుమార్ శర్మ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించడంతో అమ్మవారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ తులసి గుర్రప్ప కుమారులచే అమ్మవారికి కుంకుమ పూజ, అష్టోత్తర పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి మహిళలు, భక్తులు విశేష సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 1981 పాల్గున మాసంలోని బహుళ విదియ నాడు కీర్తిశేషులు తులసి గుర్రప్ప దుర్గాలమ్మ చేతుల మీదుగా అమ్మవారిని ప్రతిష్టించారని, ఆనాటి నుండి దినదిన అభివృద్ధి చెందుతూ భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారు పేరొందిందన్నారు. సాయంత్రం గ్రామానికి చెందిన భజన బృందం భక్తి గీతాలను ఆలపించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారి పూల అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించిన భక్తులకు తీర్థ, ప్రసాదాలు వితరణ గావించారు.

# పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగమే..ఆంధ్ర రాష్ట్ర అవతరణ : మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

పొట్టి శ్రీరాములు 58 రోజులు దీక్ష, ప్రాణ త్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీ, బాయిలర్స్, ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం స్వతంత్ర సమర యోధుడు, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ మూలపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరి ంచుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ సీబీఎం కూడలిలోని పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహానికి రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్, ట్రైనీ కలెక్టర్ హెచ్ ఎస్. భావన, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఎం.లల్లి ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. ఆయన కృషి కారణంగానే నేడు తెలుగు మాట్లాడే మనమంతా స్వేచ్ఛగా, సగౌరవంగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు. పొట్టి శ్రీరాములు లోని పట్టుదల, ధైర్య సాహసాలు, దేశ స్వాతంత్ర్యం లో ఆయన చేసిన కృషి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశానికి, ఆంధ్ర రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు అందించిన సేవలను, ఆయన జీవిత విధానాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన చూపించిన బాటలో పయనించాలని ఆమె తెలిపారు. కుడా చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ మూలపురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని భావితరాలకు విశదపరిచేలా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలికేందుకు సిద్ధం..ఆదేశిస్తే పాటించేందుకు సంసిద్ధం

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం

**అంబాజీపేట , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సభ విజయవంతమైందని, 'జయకేతనం' సభలో పాల్గొన్న జనసైనికులు,వీర మహిళలకు జనసేన నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు అరిగెల సూరిబాబు, జన సైనికులు మైపాల తాతాజీ, కొర్లపాటి రాజ గోపాల్ (గోపీ)లు మాట్లాడుతూ ఈనెల 14న పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన జయకేతనం సభకు అంబాజీపేట మండలం నుండి సుమారు 50 కార్లు ద్వారా జన సైనికులు,వీర మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారన్నారు. జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి, గత ఏడాది జరిగిన ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ



జెండాను రెపరెపలాడించడంలో అందరి కృషి అభినందనీయమన్నారు. పిలిస్తే పలికేందుకు సిద్ధం..ఆదేశిస్తే పాటించేందుకు సంసిద్ధం.అంటూ ముందుకు వస్తున్న జన సైనికులు, వీరమహిళలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. జయకేతనం సభకు పి.గన్నవరం నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు తరలి వెళ్ల డానికి అహర్నిశలు కృషిచేసిన పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సహకారంతో రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు జనసేనకులు, వీరమహిళలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఆధునిక వైద్యంపై అవగాహన సదస్సు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 16 ( ప్రభాతవార్త )**

స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు ఆదివారం కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ మరియు రాజమండ్రి ఐఎంఏ సంయుక్తంగా ఆధునిక వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మెగా సెమినార్ కార్యక్రమానికి ఉభయగోదావరి జిల్లాల నుండి 350 పైగా వైద్యులు హాజరై విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ కార్డియాలజిస్టులు డాక్టర్ ఎంఎస్ రామరాజు, డాక్టర్ సతీష్, మరియు కిమ్స్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వెంటూరి సుధాకర్ ఆధునిక వైద్యం పై అవగాహన కల్పించారు.

# ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు పరీక్షలు రాయాలి : రాజ్యసభ సభ్యుడు సానా సతీష్



**కాకినాడ రూరల్ , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా, ఒత్తిడి కి గురికాకుండా విజయవంతంగా పరీక్షలు రాయాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరేళ్ల వయసులోనే ఆర్చరీ పోటీలకు

**పిఠాపురం , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

ఆరేళ్ల వయసులోనే జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికై పలువురి ప్రశంసలు అందుకుంటోంది ఒక బాలిక.ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ ప్రకటించిన జాబితాలో పిఠాపురం నుండి ముమ్మిడి నిత్యశ్రీ చోటు సంపాదించు కుంది.నిత్యశ్రీ వయసు ఆరేళ్లని, అండర్ 10 ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో పిఠాపురం నుండి మొట్ట మొదటిసారిగా అతి చిన్న వయసులో ఎంపికైనట్లు కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు.ఈనెల 22 నుంచి 29 వరకు గుంటూరు జిల్లా నాగార్జున యూని వర్సిటీలో జరగబోయే జాతీయస్థాయి అండర్ 10 ఇండియన్ రౌండ్ బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయస్థాయిలో పాల్గొనుంది.డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవల



ప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షు డు కే. పద్మనాభం,బాలికనుఅభినందించారు.

# సామర్లకోట భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్



**సామర్లకోట , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

సామర్లకోట శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వర స్వామి వారిని తమిళనాడు ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ IAS దర్శించుకున్నారు.

శ్రీ స్వామి వారిని అమ్మ వారిని దర్శనం అనంతరం నంది మండపంలో ఆలయ వేదపండితులు సోమేశ్వర శర్మ, రాజా మరియు ఆలయ అర్చకులు వేంకట రమణ,సుందర రామయ్య,సత్యనారాయణ ఆశీర్వాదించగా ఆలయ అధికారి బళ్ల నీలకంఠం వారిని దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదా లు మరియు స్వామి వారి చిత్రపటం అందచేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ మైనింగ్ చేస్తున్న వాహనాలు సీజ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

కొవ్వూరు మండలం దేచెర్ల గ్రామంలోని సర్వే నంబర్ 84 వద్ద మెసర్స్ కే వి ఆర్ స్టోన్ క్రషర్ ద్వారా రోడ్డు మెటల్ అక్రమ తవ్వకం చేస్తున్న 3 కంప్రెసర్లు మరియు 2 ట్రిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు డి.ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను సేఫ్ కస్టడీ కోసం స్టేషన్ హౌస్ ఆఫీసర్ కొవ్వూరుకు అప్పగించామన్నారు. ఈ దాడుల్లో సర్వేయర్ శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు.

# కత్తిపూడిలో శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన



**శంఖవరం , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

నూతన శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. మండలం లోని కత్తిపూడి కృష్ణుడి గుడి వద్ద గల చెరువులో శివాలయం నిర్మాణానికి పలువురు దంపతులచే వేద పండితులు విగ్నేశ్వర పూజ, నవగ్రహ మండపారాధన, వాస్తు పూజ, యంత్ర పూజ, అనంతరం భక్తుల శివనామ స్మరణ మధ్య శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ గ్రామస్తులు సహకారంతో శివాలయం కృష్ణల యం నిర్మించనున్నామని, యాంత్రిక జీవనంలో ఆధ్యా త్మి భావన పెంపొందించుకునేందుకు, ప్రశాం తమైన వాతావరణంలో ఆలయ నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులనుండి విరాళాలు సేకరిం చడం జరుగుతుందని తెలిపారు. శంకుస్థాపన కార్య క్రమం లో వెన్న శివ, పర్వత సురేష్, బండి దుర్గాదేవి, మచ్చ గంగరాజు, ఎర్రంశెట్టి బాబ్జి, లక్ష్మీ బాబు, జనార్ధన్ ,శ్రీను ,రమణ గౌతనాగు ,గౌత ఆర్జి బాబు, గాబు సుభాష్, కరణం సుబ్రహ్మణ్యం, జ్యోతుల శ్రీనివాస్ గాబు గంగా తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సామర్లకోట మండల ప్రజా పరిషత్‌లో సర్వసభ్య సమావేశం

**సామర్లకోట , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

సామర్లకోట మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధా రణ సమావేశం సామర్లకోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన ఆదివారం సాయంత్రం 3.00 గంటలకు జరిగింది.ఈ సమావేశము మండల ప్రజా పరిషత్ కార్యాలయం సామర్లకోట నందు జరిగింది.సదరు సమావేశమునందు వ్యవసాయం, విద్యా, వైద్యం, రెవెన్యూ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మొదలగు శాఖల పై సమీక్ష నిర్వహించడం జరిగినది. సమావేశమునకు ముందుగా పొట్టి



శ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్వహించుట జరిగినది. ఈ సమావేశమునందు ఎంపీటీసీ సభ్యులు, వివిధ గ్రామసర్పంచులు మరియు ఎంపీడీవో కె.హిమామహేశ్వరి మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పిఆర్‌డిఈ ఈ రామకృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# అర్చక సేవా వైభవ రత్న అవార్డు అందుకున్న విజయ జనార్దనాచార్యులు

**పిఠాపురం , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

పిఠాపురం పట్టణంలోని స్థానిక శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ అర్చకుడు విజయజనార్ధనాచార్యులు అర్చక సేవా వైభవ రత్న అవార్డును ఆదివారం అందుకున్నారు.హైదరాబాద్ హరిహర కళాభవన్ నందు సర్ సి.వి.రామన్ అకాడమి సేవా సాంస్కృతిక సంస్థ ద్వారా సభ్యుల ఆధ్వర్యంలో 33వ ఉగాది వార్షికోత్సవాల ప్రారంభం సందర్భంగా సువర్ణ ఘంటా కంకణ గోల్డ్ మెడల్ తో విజయ జనార్ధనాచార్యులను సత్కరించి అర్చక సేవ వైభవ రత్న బిరుదు ప్రధానం చేశారు.వేణుగోపాల స్వామి ఆలయం,ఇతర దేవాలయాల అభివృద్ధి, సమాజ సేవలకు గాను ఈ పురస్కారం లభించింది.సంస్థ



ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు,సినీ నటుడు కోట శంకర్రావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ భక్తులు కిరణ్ కుమార్ దంపతులు, తీడ సూర్యనారాయణ కుమారులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

**- పరీక్ష కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలి : ఇంచార్జ్ ఎంఈఓ వేణుగోపాల్**

**కాకినాడ రూరల్,మార్చి 16 ( ప్రభాతవార్త )**

నేటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కాకినాడ రూరల్ మండలం ఇన్చార్జి ఎంఈఓ బుర్రా వేణుగోపాల్ అన్నారు. ఒక ప్రకటనలో మీడియాతో మాట్లాడుతూ రూరల్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 2763 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగు పరీక్షలకు రూరల్ మండలంలో 10 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# బొలిశెట్టివారిపాలెంలో వీరభద్రస్వామి సంబరం



**మామిడికుదురు , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం బి.దొడ్డవరం గ్రామంలోని బొలిశెట్టి వారి పాలెంలో ఆదివారం వీరభద్రస్వామి సంబరం ఘనంగా జరిగింది. మేళ తాళాలు, సన్నాయి వాయిద్యాలు,బాణాసంచా కాల్పులు,భక్తుల కోలాహలం నడుమ ప్రభను ఊరేగిస్తూ గ్రామోత్సవం వైభవంగా జరిపించారు.ఉదయం స్వామి వారిని మేలుకొలిపిన అనంతరం వైనతేయ గోదావరి నది వరకు వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి,జమ్మిచెట్టు వద్ద పూజలు చేశారు.ఈసందర్భంగా భారీ అన్న సమారాధన జరిగింది. భక్తులు వీరభద్రస్వామి నిప్పుల గుండం తొక్కారు.బొలిశెట్టి పెద వీరన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నాలుగు తరాల నుండి నిర్వహిస్తున్న వీరభద్రస్వామి సంబరం కన్నుల పండుగగా జరిగింది.భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# కన్నతల్లిని చంపిన కసాయి కొడుకు



**కాకినాడ రూరల్ , మార్చి 16 ( ప్రభాతవార్త ) :**

రూరల్ మండలం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ పరిధి అచ్యుతాపురం లో కన్నతల్లిని నుదిటిపై పిడి గుద్దులు తో హతమార్చిన సంఘటన చోటు చేసుకుంది. ఇంద్ర పాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధురానగర్ లో సాయి అపార్ట్మెంట్ జి ఫోర్ ప్లాటులు షేక్ బషీరా బిబి భర్త ఖాదర్ బాషా తో కలిసి నివసిస్తున్నారు. వారికి ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. పెద్దబ్బాయి షబ్బీర్ కమల్ బీటెక్ డిస్కంటిన్యూ చేసి ఇంటి దగ్గరే ఖాళీగా ఉండటంతో తల్లి ఏదైనా ఉద్యోగం చేసుకోవచ్చు కదా అని మందలించడంతో క్షణికావేశంలో తల్లిని నుదుటిపై గుద్దడంతో చెవి బాగాన కణిత పై బలంగా తగలడంతో ఒక్కసారిగా కుప్ప కూలి ఆమె మృతి చెందింది. ఇంద్రపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు షబ్బీర్ కమల్ కు మానసిక వ్యాధి ఉన్నట్లు తెలిసింది.

